# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ: 06-12-2025 సమయం : రాత్రి 8గం. 30ని.లు

## ముఖ్యాంశాలు

- ❖ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి ఆయనకు నివాళులు ఆర్పించారు.
- ❖ వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత ప్రభుత్వంతో కలసి పని చేయాలని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు.
- ❖ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తం వృద్ధి రేటు 7 శాతానికి మించి ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.
- ❖ పాడి రైతుల ఆదాయాన్ని రాబోయే ఐదు సంవత్సరాల్లో 20 శాతం పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కేంద్రమంత్రి అమిత్ షా తెలిపారు.
- ❖ విశాఖపట్టణం వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడవ వన్డే క్రికెట్ మ్యాచ్‌లో భారత్ విజయం దిశగా పయనిస్తోంది.

========================

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 70వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి పి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళి ఆర్పించారు. ఈరోజు పార్లమెంట్ ఆవరణలో బీ ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ దార్శనిక నాయకత్వం, రాజ్యాంగం పట్ల అచంచలమైన నిబద్ధత భారతదేశ ప్రయాణానికి మార్గనిర్దేశం చేస్తూనే ఉంటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. మానవ విలువలను, గౌరవాన్ని నిలబెట్టడానికి ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడానికి అంబేద్కర్ ప్రేరణగా నిలిచారని తెలిపారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జగత్ ప్రకాష్ నడ్డా, అశ్విని వైష్ణవ్, వీరేంద్ర కుమార్, పీయూష్ గోయల్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

========================

వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత ప్రభుత్వంతో కలసి పని చేయాలని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. గుజరాత్ లోని కెవాడియాలో స్టాట్యూ ఆఫ్ యూనిటీ వద్ద సర్దార్@150 జాతీయ పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జాతీయ ఐక్యత, జాతి నిర్మాణంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చేసిన అపారమైన కృషిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మై యువ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా యువతను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు, అలాగే నైతిక విలువలు, ఆవిష్కరణల వైపు మళ్లించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఉపరాష్ట్రపతి పేర్కొంటూ...

(వాయిస్ 31 సెకన్లు)

సర్దార్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన జాతీయ పాదయాత్ర నవంబర్ 26న కరమ్‌సాద్ నుండి ప్రారంభమై ఈరోజు ఐక్యతా విగ్రహం వద్ద విజయవంతంగా ముగిసింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ... పౌరుల అభ్యున్నతి కోసం ఆదాయపు పన్ను స్లాబ్‌లను మరింత పారదర్శకంగా, సరళీకృతం చేసి నిబంధనలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం కస్టమ్స్ సుంకాలను క్రమంగా తగ్గించిందన్నారు. ఈ సంవత్సరం మొత్తం వృద్ధి రేటు 7 శాతానికి మించి ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొంటూ....

(వాయిస్ 19 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

పాడి రంగంలో సర్క్యులర్ ఎకానమీని అమలు చేయడం ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల్లో పాడి రైతుల ఆదాయాన్ని 20 శాతం పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని సనాదర్‌లో బనాస్ డెయిరీ బయో-సిఎన్‌జి ఎరువుల కర్మాగారాన్ని ఈరోజు ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగిస్తూ... బనాస్ డెయిరీలో సర్క్యులర్ ఎకానమీని విజయవంతంగా అమలు చేశారని, భారతదేశంలోని అన్ని డెయిరీలలో దీనిని అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జాతీయ గోకుల్ మిషన్, పశుసంవర్ధక మౌలిక సదుపాయాలు, జాతీయ జంతు వ్యాధుల నియంత్రణ కార్యక్రమం, పునరుద్ధరించబడిన పాడి పరిశ్రమ అభివృద్ధి వంటి నాలుగు ప్రధాన లక్ష్యాలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. శ్వేత విప్లవం 2.0 విజయవంతమవుతుందని అమిత్ షా పేర్కొంటూ..

(వాయిస్ 22 సెకన్లు)

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల ఒత్తిడి తగ్గించి సరైన పద్ధతిలో సన్నద్ధమయ్యేందుకు వారితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంభాషించే వార్షిక కార్యక్రమం “పరీక్ష పే చర్చ” తొమ్మిదవ ఎడిషన్ వచ్చే జనవరిలో జరగనుంది. పరీక్ష పే చర్చ కార్యక్రమంల పాల్గొనేందుకు MyGov పోర్టల్‌లో నమోదయ్యేందుకు వీలుగా జనవరి 11 వరకు ఆన్‌లైన్ లో జరిగే బహుళ-ఎంపిక-ప్రశ్న ఆధారిత పోటీల ఎంపికలో విద్యార్థులు పాల్గొవనచ్చు. వచ్చే ఏడాది జనవరిలో జరగనున్న ఈ పరీక్షా పే చర్చ కార్యక్రమంలో 6 నుండి 12 తరగతుల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా పాల్గొనేందుకు వెసులుబాటు కల్పించారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఇండిగో విమానాల రద్దుతో కొన్ని విమానయాన సంస్థలు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నాయని తమ దృష్టికి రావడంతో నిర్దేశించిన ఛార్జీల పరిమితులను ఖచ్చితంగా పాటించాలని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆ సంస్థలను హెచ్చరించింది. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చేంత వరకు ఈ పరిమితులు అమలులో ఉంటాయని పేర్కొంది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఛార్జీలను నిశితంగా పర్యవేక్షిస్తూనే ఉంటామని, నిబంధనలను విస్మరిస్తే చర్యలు తీసుకుంటామని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇండిగో విమాన సర్వీసుల రద్దు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇండిగో విమాన సర్వీసుల రద్దుపై ఢిల్లీలో ఆయన ఈరోజు పాత్రికేయులతో మాట్లడుతూ..

(వాయిస్ 20 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

విశాఖపట్టణం వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడవ వన్డే క్రికెట్ మ్యాచ్‌లో భారత్ విజయం దిశగా పయనిస్తోంది. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 271 పరుగుల లక్ష్య చేధనలో భారత్ ఇప్పటి వరకూ కేవల ఒక వికెట్ నష్టపోయి 257 పరుగులు చేసింది. విజయానికి ఇంకా 14 పరుగులు చేయాల్సి ఉంది. ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వి జైశ్వాల్ అద్భుతంగా రాణించి తొలి వికెట్‌కు 155 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 75 పరుగులు వద్ద రోహిత్ శర్మ అవుట్ అవ్వగా యశస్వి జైశ్వాల్ 111 పరుగులతోనూ, విరాట్ కోహ్లి 57 పరుగులతో కొనసాగుతున్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, జార్ఖండ్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాలలో రానున్న రెండు రోజులు శీతల గాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (IMD) పేర్కొంది. అస్సాం, మేఘాలయ, హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు ఏర్పడుతుందని తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఇండిగో విమానాల రద్దు కారణంగా విమాన ప్రయాణీకుల కోసం రైల్వే శాఖ పలు మార్గాల్లో ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న రైళ్లకు అదనపు బోగీలను జత చేసింది. ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు తగినన్ని లేక అవస్థలు పడుతున్న విమానయాన ప్రయాణీకుల కోసం రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. రానున్న రోజుల్లో అవసరాన్ని బట్టి మరిన్ని సర్వీసులు అందుబాటులోకి తేనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఉత్తర, దక్షిణ, తూర్పు, మధ్య రైల్వేల పరిధిలో పలు ప్రత్యేక రైళ్లు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు. రద్దీ ఎక్కువగా ఉండే పుణె-బెంగళూరు, పుణె-ఢిల్లీ, ముంబై-న్యూఢిల్లీ, ముంబై-గోవా, లఖ్నవూ-ముంబై, నాగ్‌పూర్-ముంబై, గోరఖ్‌పూర్-ముంబై మార్గాలలో ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = =
= = = = = = = = = = = = = = = = = = = = = = = =